## క్లుప్తంగా

### ఖాద్రీశుని సేవలో జీఎస్టీ డీసీ



కదిరి టౌన్: ఖాద్రీ లక్ష్మీనరసింహస్వామిని ఉమ్మడి అనంతపురం జిల్లా జీఎస్టీ డిప్యూటీ కమిషనర్(డీసీ) మురళీకృష్ణ బుధవారం దర్శించుకున్నారు. ఆలయంలో అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆయనకు తీర్థప్రసాదాలు, శ్రీవారి చిత్రపటాన్ని అందించి సత్కరించారు. కార్యక్రమంలో పాలక మండలి సభ్యులు శివకుమార్, గోపాల్‌రెడ్డి, గంగులప్ప, ఆడిటర్ తబ్రేజ్, వైఎస్సార్‌సీపీ నాయకులు దాదాపీర్ తదితరులు పాల్గొన్నారు.

### ఉత్తమ సీసీగా నిర్మలకు అవార్డు



సెర్ప్ సీఈఓ చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న నిర్మల

కదిరి అర్బన్: మండల పరిధిలోని పట్నం పంచాయతీలో కమ్యూనిటీ కో ఆర్డినేటర్‌గా పనిచేస్తున్న నిర్మల ఉత్తమ సీసీగా అవార్డు అందుకున్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని విజయవాడలో నిర్వహించిన ఓ కార్యక్రమంలో సెర్ప్ సీఈఓ ఇంతియాజ్ ఆమెకు అవార్డు ప్రదానం చేశారు. దీనిపై స్థానిక మహిళా సంఘాల సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

### చట్టాలపై అవగాహన




మాట్లాడుతున్న జడ్జి వెంకటేశ్వరరావ్

కదిరి అర్బన్: పట్టణంలోని ఎస్సీ బాలికల హాస్టల్‌లో బుధవారం న్యాయ విజ్ఞాన సదస్సు జరిగింది. కార్యక్రమానికి న్యాయ సేవాధికార సంస్థ, సీనియర్ సివిల్ జడ్జి వెంకటేశ్వరరావ్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పించారు. విద్యార్థి దశ నుంచే చట్టాలపై అవగాహన కలిగి ఉండాని సూచించారు. కార్యక్రమంలో న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు లింగాల లోకేశ్వరెడ్డి, సీనియర్ న్యాయవాది నరసింహులుతో పాటు పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

### వైఎస్సార్ సీపీ హయాంలో విప్లవాత్మక మార్పులు

పుట్టపర్తి: సీఎం జగన్ ఎన్నో ఉద్యోగాలు కల్పించారని, 'నాడు–నేడు'తో ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన వసతులు కల్పించి విద్యారంగంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టారని ఎంపీపీ శ్రీధర్‌రెడ్డి, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ సుధాకర్‌రెడ్డి, జిల్లా యూత్ నాయకుడు గోవర్ధన్‌రెడ్డి వివరించారు.
బుక్కపట్నం మండలంలో బుధవారం ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటి వద్దకు వెళ్లి ఓటు వేయాలని అభ్యర్థించారు.

### వైభవంగా మలహోబిలేశుని పరుష



అలంకరణలో స్వామి వారు

ఆత్మకూరు: పంపనూరు కొండపై వెలసిన మలహోబిల లక్ష్మీనరసింహస్వామి ఉత్సవాల్లో భాగంగా బుధవారం పరుష వైభవంగా జరిగింది. పంపనూరు, పంపనూరు తండా, వై.కొత్తపల్లి, ఆత్మకూరుకు చెందిన భక్తులు పన్నేరపు బండ్లను ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేయించారు. లక్ష్మీరసింహస్వామి మూల విరాట్‌కు అభిషేకాలు నిర్వహించి ప్రత్యేకంగా అలంకరించి విశేష పూజలు నిర్వహించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఎస్‌ఐ రంగయాదవ్ ప్రత్యేక పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేశారు.

# మహిళలకు ప్రభుత్వం పెద్దపీట



పుట్టపర్తిలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకుంటున్న దృశ్యం



ధర్మవరంలో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు



ఎన్పీకుంట: మాట్లాడుతున్న ఆర్డీటీ రీజనల్ డైరెక్టర్ శాంతమ్మ

ప్రశాంతి నిలయం: గతంలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్రంలో వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వం మహిళలకు పెద్ద పీట వేసిందని పుడా చైర్‌పర్సన్ లక్ష్మీనరసమ్మ పేర్కొన్నారు. బుధవారం మెప్మా ఆధ్వర్యంలో మున్సిపల్ కౌన్సిల్ హాల్‌లో మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ విద్య, ఉద్యోగ,రాజకీయ రంగాల్లో మహిళలకు పెద్దపీట వేస్తున్నారన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తంగా ఓబులపతి, వైస్ చైర్మన్ శ్రీలక్ష్మి, కౌన్సిలర్ సాయిగీత, మెప్మా సీఎంఎం వరలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

**కొత్తచెరువులో..**

కొత్తచెరువు: స్థానిక జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని డీఈఓ మీనాక్షి సిబ్బందిని ఘనంగా సత్కరించారు. ప్రభుత్వ ఆస్పత్రిలో డాక్టర్ వరలక్ష్మి ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ప్రభాత్ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో సెక్రటరీ ప్రభాకర్ రెడ్డి, యాంజిల్‌డిక్సన్ ఆధ్వర్యంలో గువ్వలగుట్టపల్లి, బత్తలపల్లి, వెంకటగారిపల్లి, కప్పల బండ, జగరాజుపల్లి, ఇరగంపల్లి, వంగంపల్లి గ్రామాల నుంచి దాదాపు 100 మంది మహిళల సమక్షంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహించుకున్నారు. డిగ్రీ కళాశాలకు చెందిన సదవ్ అనే విద్యార్థినికి రూ. 10 వేలు విలువ చేసే కుట్టు మిషన్ అందజేశారు.

**ఉన్నత శిఖరాలు అధిరోహించాలి**

పుట్టపర్తి: ప్రతి రంగంలోనూ మహిళలు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పలువురు వక్తలు పిలుపునిచ్చారు. ప్రపంచ మహిళా దినోత్సవాన్ని బుక్కపట్నం ప్రభుత్వ ఆస్పత్రిలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఆస్పత్రి సిబ్బంది రామమోహన్ చౌదరి, మురళి తదితరులున్నారు.

**మహిళలకు సమాన అవకాశాలు**

ఓడీ చెరువు: మహిళలకు అన్ని రంగాల్లో సమాన అవకాశాలు లభిస్తున్నట్లు డాక్టర్ భానుప్రకాష్ నాయక్ అన్నారు. అంతర్జాతీయ మహిళ దినోత్సవం సందర్భంగా బుధవారం మండల కేంద్రంలో ఆరోగ్య, ఆశా కార్యకర్తలు ర్యాలీ నిర్వహించారు. సీహెచ్ఓ సుభాషిణి, ఎంపీహెచ్ఈఓ గోపినాయక్, విజయమ్మ, దిల్‌షాద్, ఏఎన్ఎంలు నాగవేణి,లక్ష్మి నరసమ్మ, సుశీలమ్మ, అఖిల తదితరులున్నారు.

**ప్రపంచాన్ని మార్చే శక్తి స్త్రీకి ఉంది**

నల్లమాడ: ప్రపంచాన్ని మార్చే శక్తి స్త్రీకి మాత్రమే ఉందని వక్తలు పేర్కొన్నారు. మండల సమాఖ్య, ఏపీ మాస్ ఆధ్వర్యంలో బుధవారం నల్లమాడలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు. పెద్ద సంఖ్యలో తరలివచ్చిన మహిళలు పట్టణ వీధుల్లో ర్యాలీ నిర్వహించారు. అనంతరం సమాఖ్య కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఐకేపీ ప్రాజెక్టు డైరెక్టర్ నరసయ్య ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సమాజ ఉన్నతిలో స్త్రీ పాత్రపై వారికి అవగాహన కల్పించడమే ధ్యేయంగా మహిళా దినోత్సవం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా విధి నిర్వహణలో ఉత్తమ సేవలందించిన వారిని సన్మానించి బహుమతులు ప్రదానం చేశారు. డీపీఎం (ఎల్‌హెచ్) రామమోహన్, ఎస్ఆర్‌పీ కళామణి, ఏపీఎం జయంతి, ఐసీడీయస్ సూపర్‌వైజర్ గంగాదేవి, మహిళా పోలీసులు, మండల సమాఖ్య ప్రతినిధులు మోదీనమ్మ, రమణమ్మ, మహిళలు పాల్గొన్నారు.

**సవాళ్లను అధిగమించాలి**

ప్రశాంతి నిలయం:మహిళలు సవాళ్లను అధిగమించి ధైర్యంగా ముందుకు సాగినప్పుడే పురుషులతో సమానంగా రాణించగలరని జిల్లా ఇన్‌చార్జ్ డీఈఓ మీనాక్షి అన్నారు. బుధవారం స్థానిక సంస్కృతీ విద్యాసంస్థల్లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన మీనాక్షి మాట్లాడుతూ చట్టాలను సద్వినియోగం చేసుకుని ధైర్యంగా ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు. అనంతరం పలు పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు నారీశక్తి అవార్డులను అందజేశారు. కార్యక్రమంలో ప్రముఖ అమెరికన్ సైంటిస్ట్ డాక్టర్ చెన్నారెడ్డి, కదిరి ఎస్‌టీఎస్ఎస్ కళాశాల ప్రిన్సిపాల్ స్మిత, జ్ఞానోదయా డిగ్రీ కళాశాల హెచ్ఓడి నాగేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

**మహిళా సాధికారతతోనే అభివృద్ధి**

ఎన్పీకుంట: మహిళా సాధికారతతోనే అభివృద్ధి సాధ్యమని ఆర్డీటీ రీజనల్ డైరెక్టర్ శాంతమ్మ, ఏటీఎల్ కృష్ణ పేర్కొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని బుధవారం మండల కేంద్రంలోని ఆర్డీటీ పాఠశాలతో పాటు మండల పరిధిలోని వెలిచలమల గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో మహిళలు ర్యాలీ నిర్వహించారు. మహిళలకు పలు పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందించారు. కార్యక్రమంలో సర్పంచ్ ఆంజినమ్మ, సీఓ రామాంజినేయులు పాల్గొన్నారు.

**హక్కులను సద్వినియోగం చేసుకోవాలి**

ధర్మవరం: బాలికల హక్కులను సద్వినియోగం చేసుకోవాలని అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి రమ్యసాయి తెలిపారు. ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని ప్రభుత్వ బాలికల వసతి గృహంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. న్యాయవాదులు బాలసుందరి, కృష్ణమూర్తి, విద్యార్థినులున్నారు.

**క్రీడాకారుల ర్యాలీ**

ధర్మవరం అర్బన్: అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో బుధవారం క్రీడాకారులు పట్టణ పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు. జిల్లా క్రీడా అధికారి జగన్నాథ్‌రెడ్డి, హాకీ కోచ్ హుసేన్, క్రీడాకారులు పాల్గొన్నారు.

**ముదిగుబ్బలో..**

ముదిగుబ్బ: మండల కేంద్రంలోని శాంతి ఆనంద పాఠశాలలో బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమానికి శాంతి ఆనంద్ ఎడ్యుకేషన్ సొసైటీ ప్రెసిడెంట్ చంద్రమోహన్, హెచ్ఎం రాజశేఖర్, విదేశీయురాలు హెల్గా శాంతిని ఆహ్వానించారు.

**తాడిమర్రిలో..**

తాడిమర్రి: స్థానిక ఎస్సీ కాలనీలోని ఆర్డీటీ పాఠశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. సీఓ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో మండలంలోని కునుకుంట్ల, రామాపురం, దాటితోట, పెద్దకోట్ల, మరువపల్లి తదితర గ్రామాల నుంచి స్వయం సహాయక సంఘాల మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ర్యాలీ చేశారు. అనంతరం ఆర్డీటీ పాఠశాలలో ఏర్పాటు చేసిన మహిళా సమావేశంలో పలు ఆటల పోటీలను నిర్వహించారు. గెలుపొందిన మహిళలకు ఆర్డీటీ సిబ్బంది బహుమతులను ప్రదానం చేశారు. సీబీటీ రామక్రిష్ణ, సీడీసీలు తదితరులున్నారు.

**అన్నింటా మహిళల రాణింపు**

బత్తలపల్లి: గతంలో కేవలం వంటింటికే పరిమితమైన మహిళలు నేడు అన్ని రంగాల్లోనూ అభివృద్ధి చెందుతూ ముందుకు వెళుతున్నారని యూనియన్ బ్యాంకు మేనేజర్ రమేష్, గ్రామీణ బ్యాంకు మేనేజర్ బద్రీనాథ్, ఏరియా కోఆర్డినేటర్ రామేశ్వర్‌రెడ్డి అన్నారు. బుధవారం స్థానిక భారతి మండల సమాఖ్య కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం మండల సమాఖ్య అధ్యక్షురాలు రామాంజినమ్మ అధ్యక్షతన నిర్వహించారు. ఉత్తమ గ్రామైఖ్య సంఘంగా ఉప్పర్లపల్లి నవజ్యోతి గ్రామైఖ్య సంఘం , ఉత్తమ యానిమేటర్‌గా షంషాద్ (శ్రీదేవి గ్రామైఖ్య సంఘం బత్తలపల్లి), ఎంఎంఎస్ అకౌంటెంట్ గోవిందమ్మకు మెమొంటో ఇచ్చి సత్కరించారు. సమావేశంలో ఏపీఎం సుదర్శన్‌రాజు, ఎల్‌సీ లక్ష్మీనారాయణ, సీసీలు, అకౌంటెంట్, గ్రామైఖ్య సంఘం ప్రతినిధులు తదితరులు హాజరయ్యారు.

**ఆర్డీటీ ఆధ్వర్యంలో...**

బాలికల ఉన్నత పాఠశాలలో ఆర్డీటీ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు. అంతకు ముందు ర్యాలీలు, మానవహారం చేపట్టారు. వివిధ పోటీలను నిర్వహించి, గెలుపొందిన వారికి బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఏఎస్ఐ ఖాశీం, హెడ్ కానిస్టేబుల్ లక్ష్మన్న, ఆర్డీటీ ఏటీఎల్ రుక్మాంగద, సీఓ వెంకటేష్, కల్చరల్ సీఓ శ్రీరాములు, సీబీటీ కాటమయ్య, ఆర్డీటీ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

**గురుకుల పాఠశాలలో...**

బత్తలపల్లి మహాత్మాజ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ప్రిన్సిపాల్ సత్యనారాయణ, చైర్మన్ కొడవండ్లపల్లి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. పాఠశాల మహిళా సిబ్బందిని కానుకలతో గౌరవించారు.



కొత్తచెరువులో కేక్ కట్ చేస్తున్న దృశ్యం



మాట్లాడుతున్న జూనియర్ సివిల్ జడ్జి రమ్యసాయి



బుక్కపట్నంలో మహిళా సిబ్బందికి సత్కారం

**గొట్లూరులో..**

ధర్మవరం రూరల్: గొట్లూరు, పోతులనాగేపల్లి, పోతుకుంటలో బుధవారం ఆర్డీటీ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. మహిళలకు ఆట పోటీలను నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులను ప్రదానం చేశారు. చిన్నారులు వివిధ వేషధారణల్లో అలరించారు. ఏటీఎల్ శ్రీనివాసులు, యువర్స్ ఫౌండేషన్ సభ్యులు, పోతుకుంట సర్పంచ్ నాగవేణి,ఆర్డీటీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

**మహిళా సాధికారత సాధించాలి**

కనగానపల్లి: మహిళలు అన్ని రంగాల్లో సాధికారత సాధించాలని ఆర్డీటీ సంస్థ రీజనల్ డైరెక్టర్ ప్రమీలా పేర్కొన్నారు. వేపకుంట గ్రామంలో బుధవారం ఆర్డీటీ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ గ్రామాల నుంచి వచ్చిన మహిళలు, ఆర్డీటీ సిబ్బంది గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఏటీఎల్ రఘురామ్, సీఓ సురేష్, మహిళా సంఘాల లీడర్లు పాల్గొన్నారు.

### బడుగుల అభ్యున్నతే లక్ష్యం

రామగిరి: బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతే వైఎస్సార్‌సీపీ లక్ష్యమని ఆపార్టీ సీనియర్ నేత తోపుదుర్తి చందు పేర్కొన్నారు. బుధవారం మండలంలోని పేరూరు, పెద్దకొండాపురం, ఎంసిపల్లి, గరిమేకలపల్లిల్లో పర్యటించారు. ఈసందర్భంగా ఆయన ఎమ్మెల్సీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డిని గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో ఎంపీపీ కక్రైన్న, జెడ్పీటీసీ నాగార్జున, మండల కన్వీనర్ రమేష్, నాయకులు నరసింహారెడ్డి, వెంకటరెడ్డి, నర్సిరెడ్డి, రాజేష్, జనార్ధన్, సిద్ధన్న, కురుబ అంజి తదితరులు పాల్గొన్నారు.

### క్రమశిక్షణతో చదవాలి



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న అతిథులు

ధర్మవరం అర్బన్: క్రమశిక్షణతో కూడిన విద్యలోనే ఉజ్వల భవిత దాగుందని వన్‌టౌన్ సీఐ సుబ్రమణ్యం తెలిపారు. పట్టణంలోని జీవనజ్యోతి పాఠశాలలో బుధవారం గోల్డెన్ జూబ్లీ వార్షికోత్సవాన్ని హెచ్ఎం జాన్సియా ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వన్‌టౌన్ సీఐ సుబ్రమణ్యం హాజరై విద్యార్థులకు పలు సూచనలు చేశారు. అనంతరం విద్యార్థిని, విద్యార్థులు చేసిన డాన్స్‌లు అందరిని ఆకట్టుకున్నాయి.

### ఆర్వో వాటర్ ప్లాంట్ వితరణ

కదిరి అర్బన్: స్థానిక ఆర్టీసీ బస్టాండ్‌లో ప్రయాణికుల దాహార్తి తీర్చేందుకు నల్లచెరువువాసి పాలె సుధాకర్ తన తండ్రి రిటైర్డ్ టీచర్ గంగన్న జ్ఞాపకార్థం బుధవారం ఆర్వోవాటర్ ప్లాంట్ అందజేశారు. ప్రయాణికులకు చల్లని తాగునీటి సౌకర్యం కల్పించిన సుధాకర్‌కు డీఎం మైనోద్దీన్, అసిస్టెంట్ డీఎం హరిమోహన్ ధన్యవాదాలు తెలిపారు.

### బస్సు సౌకర్యం కల్పించాలి

గాండ్లపెంట: మండల పరిధిలోని తుమ్మల బైలు పెద్ద తండాకు బస్సు సౌకర్యం కల్పించాలని గ్రామ సర్పంచ్ రవీంద్రనాయక్, గ్రామస్తులు బుధవారం కదిరి డీఎం మైనోద్దీన్‌కు వినతి పత్రం అందించారు. గ్రామస్తులు మాట్లాడుతూ గతంలో మట్టిరోడ్డు ఉన్నా బస్సు గ్రామానికి వచ్చేదని, ప్రస్తుతం ఎమ్మెల్యే చొరవ తీసుకుని మారుమూల గ్రామానికి బీటీ రోడ్డు (తారు) రోడ్డు వేయించారన్నారు. గతంలో కదిరి నుంచి వయా కటారుపల్లి, తుమ్మలబైలు నుంచి టి.పెద్దతండా, సాదులవాండ్లపల్లి వరకు బస్సు వచ్చేదన్నారు. అదే సర్వీసును పునఃప్రారంభించాలని కోరారు.

### బాలిక అదృశ్యం

ముదిగుబ్బ: మండల కేంద్రంలోని సాయినగర్‌కు చెందిన 14ఏళ్ల బాలిక ఈ నెల 6వ తేది నుంచి కనిపించడం లేదని బుధవారం రాత్రి ముదిగుబ్బ పోలీసులకు బాలిక తల్లిదండ్రులు ఫిర్యాదు చేశారు. వారు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# అఖండ మెజారిటీతో గెలిపించండి



పట్టణంలో ఇంటింటా ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే డా.పీవీ సిద్దారెడ్డి

కదిరి అర్బన్: శాసనమండలి ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను అఖండమైన మెజారిటీతో గెలిపించాలని ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డి పేర్కొన్నారు. బుధవారం మున్సిపల్ పరిధిలోని సైదాపురం, అడపాలవీధి, వైఎస్సార్ నగర్‌లో ఆయన ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో దూసుకుపోతోందన్నారు. ఓటర్లంతా అభివృద్ధికే పట్టం కట్టాలని పేర్కొన్నారు. ఈ నెల 13న జరిగే శాసనమండలి ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల శాసన మండలి అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డి, ఉపాధ్యాయ శాసనమండలి అభ్యర్థి రామచంద్రారెడ్డిని అఖండమైన మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. బ్యాలెట్ పేపర్లో ఓటు ఎలా వేయాలో ఓటర్లకు తెలియజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్, వైస్ చైర్మన్‌లు, కౌన్సిలర్‌లు, కో ఆప్షన్ సభ్యులు, జేసీఎస్ మండల ఇన్‌చార్జ్‌లు, గృహసారథులతో పాటు పలువురు పాల్గొన్నారు.

**గెలుపే లక్ష్యంగా పనిచేయాలి**

నల్లచెరువు: ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేయాలని ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డి అన్నారు. మండల పరిధిలోని తవలంమర్రి, ఉబిచెర్ల, కే. పూలకుంట, నల్లచెరువు, ఎర్రగుంటపల్లి , ఓరువాయి గ్రామాలలో గృహసారథులు, సచివాలయ కన్వీనర్లతో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రతి ఓటు పోల్ అయ్యేలా చూడాలని సూచించారు. అలాగే పోలింగ్ విధానంపై ఓటర్లకు అవగాహన కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీపీ రమణారెడ్డి, వైస్ ఎంపీపీ నారాయణస్వామి, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ నాగభూషణ, సింగిల్ విండో అధ్యక్షుడు జయచంద్రారెడ్డి, డైరెక్టర్ ఆదిమూర్తి, ఎంపీటీసీ భాస్కర్‌రెడ్డి, సర్పంచ్ యూసుఫ్, టెంపుల్ చైర్మెన్ భాస్కర్‌రెడ్డి, సచివాలయాల కన్వీనర్ రాజశేఖర్, నాయకులు డాక్టర్ శంకర, బట్టీ హైదర్‌వలి, పెద్ద మౌలాలి, వై. రమణారెడ్డి, సుధాకర్, కృష్ణారెడ్డి, రఫీ, లక్ష్మీపతియాదవ్, తదితరుల పాల్గొన్నారు.

**పరామర్శ**

మండల పరిధిలోని బండ్రేపల్లికి చెందిన వైఎస్సార్ సీపీ కార్యకర్త చిన్నపరెడ్డి అనారోగ్యంతో బుధవారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే డాక్టర్ సిద్దారెడ్డి గ్రామానికి విచ్చేసి మృతదేహం వద్ద పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అలాగే గోరంట్లవారిపల్లిలో రొద్దం సూర్యనారాయణరెడ్డి భార్య అనారోగ్యంతో బాధపడుతుండడంతో వారిని పరామర్శించారు. ఎమ్మెల్యే వెంట ఎంపీపీ రమణారెడ్డి, సింగిల్ విండో అధ్యక్షుడు జయచంద్రారెడ్డి, నాయకులు వై. కృష్ణారెడ్డి, డాక్టర్ శంకర, రమణారెడ్డి, రాజశేఖర్, బాలకృష్ణారెడ్డి ఉన్నారు.

# జోరుగా ఎన్నికల ప్రచారం

గాండ్లపెంట: మండలంలోని గ్రామాల్లో వైఎస్సార్ సీపీ నాయకులు ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బుధవారం మండల పరిధిలోని మలమీదపల్లి పంచాయతీలోని మలమీదపల్లి,బనాన్‌చెరువుపల్లి, సామచేనుబైలు, కోటూరు గ్రామాల్లో పట్టభద్రుల ఇళ్లకు వెళ్లి నమూనా బ్యాలెట్ చూపిస్తూ వైఎస్సార్‌సీపీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డికి ప్రథమ ప్రాధాన్యతా ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ పోరెడ్డి చంద్రశేఖరరెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ గజ్జల రవీంద్రారెడ్డి, మాజీ జెడ్పీటీసీ భాస్కరరెడ్డి, స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు చలపతి, అమానుల్లా, ప్రతాపరెడ్డి, నౌషాద్, గృహసారథులు పాల్గొన్నారు.

**ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించండి**

పుట్టపర్తి టౌన్: వైఎస్సార్ సీపీ బలపరచిన అభ్యర్థులను ఆశీర్వదించాలని మున్సిపల్ చైర్మన్ తుంగ ఓబుళపతి, నాయకులు కోరారు. బుధవారం పుట్టపర్తి పట్టణంలో ఒకటో వార్డు సాయి నగర్‌లో పట్టభద్రులను చైతన్య పరిచారు. వెన్నపూస రవీంద్రారెడ్డి, రామచంద్రారెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి ఆశీర్వదించాలన్నారు. మున్సిపల్ చైర్మన్ తుంగ ఓబుళపతి, వైస్ చైర్మన్ తిప్పన్న, పట్టణ కన్వీనర్ రంగారెడ్డి, ఫొటోసాయి, పైపల్లి నరసింహులు, ఎస్టీడీ నరశింహులు, రామయ్య తదితరులు పాల్గొన్నారు.







## నృసింహాలయం.. భక్తజన సంద్రం



తూర్పు గోపురం వద్ద శ్రీవారికి హారతినిస్తున్న అర్చకులు



ఆలయంలో శ్రీవారి దర్శనం కోసం పోటెత్తిన భక్త జనం

ఖాద్రీ లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలు కనుల పండువగా సాగుతున్నాయి. బుధవారం స్వామివారు శేషవాహనంపై తిరువీధుల్లో విహరించగా.. స్వామివారి దర్శనానికి భక్తులు పోటెత్తారు. ఆలయ ప్రాంగణంలో ఉన్న అద్దె గదులు ఖాళీ లేక భక్తులు కటిక నేలపైనే నిద్రించడం కన్పించింది. ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను అలరిస్తున్నాయి. కదిరి: